పత్రికా ప్రకటన-1

# 14వ వార్డు సమస్యల పరిష్కారానికి చర్యలు

**– కమిషనర్ హరినారాయణన్**

- **విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యుని ఆహ్వానం మేరకు పర్యటన**
- **వార్డు సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి దోహదం**
- **మెరుగైన ఫలితాల కోసం సంయుక్త పర్యటనలు**
- **సామాన్యుల ప్రాథమిక సమస్యల పరిష్కారానికి చర్యలు**
- **14వ వార్డులో విస్తృత పర్యటన**

**విశాఖపట్నం, అక్టోబర్ 19:** 14వ వార్డు సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. బుధవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు ఆహ్వానం మేరకు 14వ వార్డులో శాసనసభ్యునితో కలిసి కమిషనర్ హరినారాయణన్ సమస్యలను పరిశీలించారు. 14వ వార్డు రేసపువానిపాలెం, పాత రేసపువానిపాలెం, సీతమ్మధార వుడా భవన ప్రాంతాలను సందర్శించి పలు సూచనలు చేశారు. శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు వార్డు సమస్యలను వివరించగా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అదికారులను ఆదేశించారు. సామాన్యుల ప్రాథమిక సమస్యలైన డ్రైయిన్లు, యు.జి.డి., త్రాగునీటికి ప్రాధాన్యత నివ్వాలని పేర్కొన్నారు. రేసపువానిపాలెంలో పాడుపడిన భవనాన్ని తక్షణం తొలగించాలని పట్టణ ప్రణాళికా విభాగం ఎసిపి వెంకటేశ్వరరావును ఆదేశించారు. అనంతరం మహా వైశాఖి నగర మహిళా సంక్షేమ సంఘం ప్రాంతంలో ప్రజా మరుగుదొడ్లను నిర్మించాలని కోరగా ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లను పరిశుభ్రపరచి వినియోగించుకొనేలా చూడాలని పేర్కొన్నారు. పరిసరాలలో చెత్త, చెదారాన్ని తొలగించి ప్రజలు మరుగుదొడ్లను వినియోగించుకునేలా దోహదపడాలని అభిలషించారు.

అనంతరం కమిషనర్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తాగునీరు, డ్రెయిన్ క్లియరెన్స్, మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగం, యుజిడి వలన తలెత్తిన సమస్యల పరిష్కారం లక్ష్యంగా ప్రజలకు సౌకర్యాలు కల్పించం లక్ష్యం గా వెల్లడించారు.

విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసన సభ్యులు పి.విష్ణుకుమార్ రాజు పాత్రికేయులతో మాట్లాడుతూ అధికారులతో కలిసి పర్యటించడం వలన సమస్యలను తెలపడానికి, పరిష్కారానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. వారానికి ఒకసారి నియోజకవర్గం లోని వార్డులలో పర్యటిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునని అభిప్రాయపడ్డారు. అక్టోబర్ 24 వ తేదీన ఇ-ఓ.హెచ్ కేంద్రం ప్రారంభిస్తున్నందున సేవలను వినియోగించుకోవాలని కోరారు. 14వ వార్డుతో పాటు ఉత్తర నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఏసిపి సంజీవకుమార్, ఎఎంఓహెచ్ ఎల్.కె.సుధాకర్, డిఇ ఎన్.దిలీప్, ఇఇ యుజిడి చంద్రశేఖర్, వార్డు ప్రతినిధి కుమారి పి.దీపిక, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

**పౌర సంబంధాల అధికారి**

---

## పత్రికా ప్రకటన-2

# సాగర్‌నగర్ - తిమ్మాపురం బీచ్ రోడ్డును అందంగా తీర్చిదిద్దండి

**- కమిషనర్ హరినారాయణన్**

- **బీచ్ రోడ్డు సెంట్రల్ మీడియన్స్‌ను అందంగా రూపొందించండి**
- **పిచ్చిమొక్కలను తొలగించి గ్యాప్‌లో మొక్కలు నాటండి**
- **కాలిబాట (ఫుట్‌పాత్) లపై మొక్కలను తొలగించండి**
- **ఫుట్‌పాత్ మార్జిన్‌లలో మొక్కలను పెంచండి**
- **అందమైన, అనువైన డిజైన్లను రూపొందించండి**
- **అనువై, ఆమోదయోగ్యమైన అంచనాలను తయారు చేయండి**

**విశాఖపట్నం, అక్టోబర్ 19**: సాగర్‌నగర్ – తిమ్మాపురం బీచ్ రోడ్డును అందంగా తీర్చిదిద్దాలని జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. సెంట్రల్ మీడియన్స్‌ను మరింత అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. పిచ్చి మొక్కలను తొలగించి ఆ గ్యాప్‌లలో సైట్ కండిషన్ కనుగుణంగా మంచి మంచి డిజైన్లలో మొక్కలను నాటాలని ఆదేశించారు. మొత్తం 7 కి.మీల పరిధిలో సుందరంగా తీర్చిదిద్దడానికి అనువైన, అంచనాను రూపొందించాలని కోరారు. ఫుట్‌పాత్‌లపై ఉన్న బుష్ (పొదలను) క్లియర్ చేసి ఆ మార్జిన్‌లలో కూడా మొక్కలు పెంచాలని పేర్కొన్నారు. అందమైన, అనువైన డిజైన్లను రూపొందించి ఆమోదయోగ్యమైన అంచనాలను తయారు చేయాలని పేర్కొన్నారు. నవంబరు నెలాఖరునాటికి మొత్తం కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. రోప్‌వే మలుపులో బీచ్‌ను ఆనుకొని మొక్కలను పెంచడం ద్వారా పచ్చదనాన్ని, అందాన్ని పెంచాలని పేర్కొన్నారు. నగర అందాలను పెంపొందించడానికి, పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని ఆదేశించారు.

పర్యటనలో చీఫ్ ఇంజినీరు డా॥ పి.చంద్రయ్య, ఎడిహెచ్ దామోదర్, జోనల్ కమిషనర్ సత్యవేణి, ఇఇ రామమూర్తి, సుధాకర్, ఎసిపి సంజీవకుమార్ తదితరులు పాల్గొన్నారు. తొలుత ఋషికొండ బీచ్‌ను సందర్శించి పర్యాటక అధికారులకు పలు సూచనలు చేశారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

**పౌర సంబంధాల అధికారి**